మంగళ వారం
07-11-2023
సంపుటి - 08,
సంచిక - 381
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh
CEO & Editor : G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in
# సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు వార్త పత్రిక
❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# ప్రజల దగ్గర ఉండే ఒక వజ్రాయుధమే ఓటు

## ఓటర్లు పరిణితితో ఓటేస్తే ప్రజాస్వామ్యం గెలుస్తుంది



సరిగ్గా వాడితే మంచి భవిష్యత్ ఉంటుంది ◆ దేవరకద్ర ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్

**మహబూబ్‌నగర్, నవంబర్ 6 (సమ సమాజం):** ప్రజల దగ్గర ఉండే ఒక వజ్రాయుధమే ఓటు అని.. రాబోయే ఐదేళ్ల మన భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని బీఆర్?ఎస్? అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఆషామాషీగా, అలవోకగా ఓటు వేయకుండా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యంలో ఆశించిన పరిణితి భారతదేశంలో రావడం లేదని.. పరిణితి వచ్చిన దేశాలు గొప్పగా దూసుకుపోతున్నాయని వివరించారు. రాజకీయ పార్టీల నడవడిక, విధానం, ప్రజల గురించి ఆలోచించే సరళి, అధికారం అప్పగిస్తే ఏ విధంగా పరిపాలన చేస్తారని ప్రజలు చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్లు పరిణితితో ఓటేస్తే ప్రజాస్వామ్యం గెలుస్తుంది సరిగ్గా వాడితే మంచి భవిష్యత్ ఉంటుంది ఈ క్రమంలోనే పాలమూరు జిల్లా.. ఒకప్పుడు పాలుగారిన జిల్లా అని. అలాంటి అద్భుతమైన జిల్లాను సమైక్య రాష్ట్రంలో ముఖ్యమంత్రులు దత్తత తీసుకున్నా బాగుపడలేదని కేసీఆర్ పేర్కొన్నారు. పునాది రాళ్లు వేశారే తప్ప.. గుక్కెడు నీళ్లు అందించలేదని మండిపడ్డారు. కృష్ణా, తుంగభద్ర నదులు ఒరుసుకుంటూ పారే ఈ జిల్లాలో గంజి కేంద్రాలు పెట్టించే గతి కాంగ్రెస్ పార్టీ పట్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టి.. సమైక్యాంధ్రలో కలిపి మన ప్రాజెక్టులను రద్దు చేశారని అన్నారు. 2004లో తెలంగాణ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకుని మోసం చేసిందని కేసీఆర్ గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మాటలు విని.. బీఆర్?ఎస్? పార్టీని ముంచి ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేశారన్నారు. ఆ తర్వాత వందల మంది ఆత్మ బలిదానాలు, ఉవ్వెత్తున ఉద్యమం ఎగిసిపడితే.. తప్పనిసరి పరిస్థితుల్లో గతిలేక కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇచ్చిందని కేసీఆర్ తెలిపారు. కరివెన జలాశయం ఎక్కడ కట్టాలని.. ఈ నియోజకవర్గంలోనే గుట్టలన్నీ స్వయంగా తిరిగానని కేసీఆర్ గుర్తు చేశారు. తక్కువ నష్టంతో ఎక్కువ నీళ్లు రావాలని స్వయంగా పరిశీలన చేశానన్నారు. కరివెన రిజర్వాయర్ పనులు పూర్తి కావొచ్చాయని.. అందుబాటులోకి వస్తే దేవరకద్ర నియోజకవర్గంలో మొత్తం 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని సీఎం కేసీఆర్ వివరించారు. ఈ క్రమంలోనే ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయని, పార్టీ నడవడిక, విధానం, ప్రజల గురించి ఆలోచన సరళి, అభ్యర్థి మంచి చెడులు చూసి ఓటేయాలని పిలుపునిచ్చారు.

## మిజోరం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో నేడు ఎన్నికలు

- మిజోరంలో ఒకే దశలో ఎన్నికల నిర్వహణ
- ఛత్తీస్‌ఘడ్‌లో తొలివిడత 20 స్థానాల్లో పోలింగ్



**న్యూఢిల్లీ, నవంబర్ 6 (సమ సమాజం):** మిజోరం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోతొలి విడత ఎన్నికల ప్రచారానికి తెరపడింది. మిజోరంలోని మొత్తం 40 అసెంబ్లీ స్థానాలతోపాటు ఛత్తీస్‌గఢ్‌లోని 20స్థానాలకు మొదట విడతలో నవంబర్ 7వ తేదీ మంగళవారం పోలింగ్ జరగనుంది. మంగళవారం పోలింగ్ జరగనున్న ప్రాంతాల్లో ప్రచారానికి తెరపడింది. నవంబర్ 7న రెండు రాష్ట్రాల్లో కలిపి మొత్తంగా 60 అసెంబ్లీ స్థానాల్లో జరగనున్న పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మిజోరం అసెంబ్లీ గడువు

4వ పేజీలో...

## కామారెడ్డి నుంచి వెళ్లినా మీ గుండెల్లోనే ఉంటా : షబ్బీర్



**కామారెడ్డి,నవంబర్ 6 (సమ సమాజం):** "నేను కామారెడ్డి నుంచి నిజామాబాద్ వెళ్లిన మీ

4వ పేజీలో...

## రాములమ్మకు అవమానం తప్పదా.?



**హైదరాబాద్,నవంబర్ 6 (సమ సమాజం):** విజయశాంతి ఒకప్పుడు స్టార్ క్యాంపెయినర్. ఆమె అభిమానులందరూ ముద్దుగా రాములమ్మ అని

4వ పేజీలో...

## స్పీడు పెంచిన కాంగ్రెస్సు

ఎన్ని కుట్రలు చేసినా నా గెలుపు ఎవరూ ఆపలేరు : జగ్గారెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 6 (సమ సమాజం):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి 70 సీట్లు పక్కా అని ఎమ్మెల్యే జగ్గారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో

4వ పేజీలో...

## మహమ్మద్ అజారుద్దీన్‌పై నాలుగు కేసులు

**హైదరాబాద్, నవంబర్ 6 (సమ సమాజం):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్‌పై నాలుగు కేసులు నమోదయ్యాయి. హెచ్‌సీఏ లో భారీ అవినీతి జరిగిందని ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో రాచకొండ పోలీసులు అజారుద్దీన్‌పై నాలుగు కేసులు నమోదు చేశారు. మరోవైపు తనపై నమోదైన నాలుగు కేసుల్లో బెయిల్ కోసం మల్కాజ్‌గిరి కోర్టును ఆయన ఆశ్రయించారు. హైదరాబాద్ క్రికెట్



4వ పేజీలో...

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ దాఖలు

**పాలకుర్తి, నవంబర్ 6 (సమ సమాజం):** బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ దాఖలు చేశారు. పాలకుర్తిలోని తహశీల్దార్ కార్యాలయంలో మొదటి సెట్ నామినేషన్ సమర్పించారు. అంతకుముందు సోమేశ్వర శ్రీ లక్ష్మినరసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయన.. పట్టణంలో భారీ ర్యాలీ తీశారు. కార్యర్తలు,




4వ పేజీలో...

## బస్సు ప్రమాదం చాలా ఆందోళనకు గురిచేసింది : పురందేశ్వరి



**విజయవాడ, నవంబర్ 6 (సమ సమాజం):** రాష్ట్రంలోనే అతిపెద్ద బస్టాండ్‌లో బస్సు

4వ పేజీలో...

## డబ్బు, కమీషన్ల కోసమే మేడిగడ్డ ప్రాజెక్టును కట్టారు

తొందరగా పూర్తి చేయడం వల్లనే ఇలాంటి పరిస్థితి

టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం విమర్శ




3వ పేజీలో...

## కాంగ్రెస్, సీపీఐ మధ్య కుదిరిన పొత్తు

కొత్తగూడెం సీటు సీపీఐకి కేటాయింపు

మరో ఎమ్మెల్సీ పదవి ఇచ్చేందుకు కాంగ్రెస్ నిర్ణయం

సీపీఐ, కాంగ్రెస్ నేతల ఉమ్మడి ప్రెస్ మీట్ లో వెల్లడి



**హైదరాబాద్, నవంబరు 6 (సమ సమాజం):** సీపీఐ పార్టీతో కాంగ్రెస్ పార్టీ పొత్తు కుదిరింది. కొత్తగూడెం సీటు, ఎమ్మెల్సీ పదవి ఇవ్వడానికి కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. మునుగోడులో స్నేహపూర్వక పోటీ కూడా ఉండొద్దని తేల్చి చెప్పింది. ఇక, సీపీఐ కార్యాలయంలో రేవంత్ రెడ్డి, దీపా దాస్ మూన్షిలు సీపీఐ నేతలు నారాయణ, కునమనేని సాంబశివరావు, చాడ వెంకట్ రెడ్డిలో సమావేశం అయ్యారు. ఈ భేటీ అనంతరం సీపీఐ-కాంగ్రెస్ నేతలు ఉమ్మడిగా ప్రెస్ మీట్

3వ పేజీలో...

## చిల్లర మాటలకు లొంగిపోవద్దు : మంత్రి కేటీఆర్

సీఎం కేసీఆర్ పాలనలో ఎటుచూసినా తాగు, సాగునీరు

**సిరిసిల్ల, నవంబర్ 6 (సమ సమాజం):** కాంగ్రెస్ పార్టీ చిల్లర మాటలకు లొంగిపోతే ఆగమైపోతామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికలు రాగానే ఆగం కావొద్దని, ప్రజలు ఒక్కసారి ఆలోచించారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ టెక్ సెల్‌వింగ్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు నేతలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సిఎం పాలనలో




4వ పేజీలో...

## కాంగ్రెస్ పార్టీయే తెలంగాణ భవిష్యత్

రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం రాబోతోంది

యువతకు భవిష్యత్ కోసమే మా పోరాటం

కొడంగల్‌కు కృష్ణా జలాలు తీసుకొస్తా

కొడంగల్‌లో నామినేషన్ దాఖలు చేసిన రేవంత్

అవినీతి కెసిఆర్ ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపు



3వ పేజీలో...

## బిజెపి లేకుంటే తెలంగాణ ఎక్కడిది



3వ పేజీలో...

ఆనాడు పార్లమెంటులో మా మద్దతుతోనే రాష్ట్రం

కెసిఆర్ కొట్లాడితే కాదు..బిజెపి మద్దతుతో ఏర్పాటు

రైతులు, నిరుద్యోగుల కోసం కొట్లాడితే కేసులు

గంగుల భూ కబ్జాలకు చెక్ పెట్టాలని పిలుపు

కరీంనగర్‌లో మీడియా సమావేశంలో బండి సంజయ్

## బిసి అధ్యక్షుడిని తొలగించి.. బిసి సిఎం నినాదమా

బిజెపిలో చిత్తశుద్ధి ఉంటే బండిని ఎందుకు తొలగించారు

రాష్టానిక్రి వచ్చేముందు ప్రధాని మోడీ సమాధానం చెప్పాలి

బిసి కులగణనపై ఎందుకు వెనకడుగు వేస్తున్నారు

మీడియా సమావేశంలో నిలదీసిన ఎమ్మెల్సీ కవిత

**నిజామాబాద్, నవంబర్ 6 (సమ సమాజం):** రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడుగా ఉన్న ఒక బీసీ వ్యక్తి బండి సంజయ్ ని ఎందుకు తొలగించారో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చే ముందు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. పార్టీ అధ్యక్షుడిగా బీసీసి తొలగించి, ఇప్పుడు బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని చెబితే ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు.



4వ పేజీలో...

# హాట్ టాపిక్‌గా కామారెడ్డి సీటు

**కెసిఆర్ పోటీతో సర్వత్రా ఆసక్తి ● రాష్ట్రం యావత్తూ రెండోసీటుపై ఉత్కంఠ ● రేవంత్ తదితరులు రంగంలోకి రావడంతో మరింత జోష్**

**కామారెడ్డి, నవంబర్ 6 (సమ సమాజం):** రాష్ట్ర రాజకీయాల్లో కామారెడ్డి సీటు ఇప్పుడు హాట్ టాపిక్‌మారింది. ఇక్కడి నుంచి కెసిఆర్ పోటీ చేయడమే ఇందుకు కారణం. దీంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కూడా ప్రధానంగా అందిర దృష్టిని ఆకర్షిస్తోంది. ఇకపోతే కెసిఆర్‌పై పోటీ చేసేందుకు ప్రధాన పార్టీల ముఖ్య నేతలు ఇక్కడి నుంచి పోటీకి సై అంటుండగా, తమ డిమాండ్ల సాధన కోసం ప్రయత్నిస్తున్న వివిధ వర్గాలు సైతం కామారెడ్డి వైపు చూస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుంచి బీఆర్ఎస్ తరఫున సీఎం కేసీఆర్ బరిలో నిలువనుండగా, తాజాగా కాంగ్రెస్ తరఫున ఇక్కడి నుంచి రేవంత్ రెడ్డి పోటీ చేస్తారనే ప్రచారం జరుగు తోంది. కేసీఆర్‌ను కట్టడిచేయడానికి ఇక్కడ రేవంత్ రెడ్డిని పోటీకి దింపాలని అధిష్టానవర్గం భావిస్తుందనే ప్రచారం జరుగు తోంది. అధిష్టానం ఆదేశిస్తే తాను పోటీకి సిద్ధమని రేవంత్ రెడ్డి సైతం పేర్కొన్నారు. అలాగే గజ్వేల్ నుంచి కెసిఆర్‌పై ఈటెల రాజేందర్ పోటీకి దిగారు. మరోవైపు గజ్వేల్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం కేసీఆర్.. అక్కడ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండరనే అపవాదు ఉంది. దీనినే ప్రతిపక్ష లీడర్లు ప్రజల్లోకి తీసుకెళు తున్నారు. కేసీఆర్ ఒకవేళ రెండుచోట్ల గెలిచి కామారెడ్డి సీటును వదులుకుంటే ఉప ఎన్నికల తలనొప్పి తప్పదని చెప్తున్నారు. మొత్తంగా ఇప్పుడు తెలంగాణలో ఈ రెండు సీట్లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా ఇప్పుడు కామారెడ్డి అన్నది అందరి దృష్టిలో చర్చగా మారింది. కెసిఆర్ ఇక్కడి నుంచి ఎందుకు పోటీ చేస్తున్నారన్నదానికి నేటికీ సమాధానం లేదు. కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్న క్రమంలో మారిన సమీకరణల నేపథ్యంలో రేవంత్ ఇక్కడి నుంచి పోటీ చేయబోతు న్నారు. ఇక్కడ అపేన నామినేషన్ వేయబోతున్నారు. అదేరోజు కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహించ బోతున్నది. అలాగే కర్నాటక సిఎం సిద్దరామయ్య హాజరవుతున్నారు. ఇకపోతే కామారెడ్డి నుంచి ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్?కూడా పోటీకి సై అంటున్నారు. కామారెడ్డి మాస్టర్ ప్లాన్ బాధిత రైతులు కేసీఆర్ పై వంద నామినేషన్లు వేస్తామని ఇటీవల ప్రకటించారు. రాజకీయ పార్టీలే కాకుండా వివిధ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న వారు సైతం ఇక్కడి నుంచి బరిలో నిలుస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో కామారెడ్డిని బిఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అలాగే ఉమ్మడి నిజామాబాద్ ఇప్పుడా పార్టీకి ప్రతిష్టాత్మక రణక్షేత్రంగా మారింది. దీంతో కెసిఆర్ ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో రెండుసార్లు పర్యటించారు. కెటిఆర్ కూడా పర్యటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నుంచి బరిలో దిగిన సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంతో మంత్రి కేటీఆర్ చెమటోడుస్తున్నారు. ఈసారి కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఉండడం, ఇక్కడ సీఎం ఓడిపోతే బీఆర్ఎస్ పరువు పోతుందనే భయంతో తన సొంత నియోజకవర్గం సిరిసిల్ల కన్నా కామారెడ్డిపైనే కేటీఆర్ ఎక్కువ ఫోకస్ పెడ్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లాంటి కీలక నేతలు ఉన్నప్పటికీ కామారెడ్డి బీఆర్ఎస్ పార్టీ వ్యవహారాలన్నింటినీ కేటీఆర్ తన చేతుల్లోకి తీసుకుని నడిపిస్తున్నారు. ఇప్పటికే ప్రతి 100 మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని నియమించిన ఆయన.. ప్రచార, బూత్, గ్రామ, మండల కమిటీలు సమన్వయంతో పనిచేసేలా నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. అసంతృప్తులను పిలిపించుకొని మాట్లాడుతున్నారు. నియోజక వర్గంలోని ప్రముఖు లతో వరుసగా భేటీ అవుతున్నారు. కామారెడ్డి మాస్టర్ పఎ÷-లాన్ బాధిత రైతు కమిటీ ప్రతినిధులతోనూ ఇటీవల చర్చలు జరిపి మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. మండలాల వారీగా రివ్యూలు, ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారు. తాను ఈసారి గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలోనూ పోటీచేస్తానని ఆగస్టు 21న సీఎం కేసీఆర్‌ప్రకటించారు. అప్పటి నుంచి కామారెడ్డి వ్యవహారాలన్నింటినీ కేటీఆరే పర్యవేక్షిస్తున్నారు. అన్ని నియోజకవర్గాలకు పార్టీ ఇన్‌చార్జిలను ప్రకటించగా కామారెడ్డి బాధ్యతల్ని మంత్రి కేటీఆర్ తీసుకున్నారు. నియోజకవర్గంలో తరుచూ పర్యటిస్తూ స్థానిక నేతల్ని సమన్వయం చేసుకుంటూ గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నారు. అక్టోబర్ 7న నియోజకవర్గ కేంద్రంలో పార్టీ శ్రేణులతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. యుద్ధ నియోజకవర్గ స్థాయిలో సమన్వయ కమిటీ నియమాకాన్ని చేపట్టారు. అసంతృప్తులతో మీటింగ్ పెట్టి బుజ్జగించడంతో పాటు స్థానికంగా బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి చేరికలను పెంచేశారు. మండలాలు, టౌన్‌కు చెందిన ముఖ్య నేతలను హైదరాబాద్ పిలిపించుకొని రివ్యూ చేశారు. గత ఎన్నికల్లో బూత్‌ల వారీగా వచ్చిన ఓట్ల వివరాలు తెప్పించుకొని ఇన్‌చార్జిలకు కొత్త టార్గెట్లు ఇచ్చారు. ఎక్కువ ఓట్లు సాధించడం ఎలాగో సూచనలు ఇచ్చారు. తాజాగా కామారెడ్డి నియోజకవర్గంలో పర్యటించి, మండలాల వారీగా సభలు ఏర్పాటు చేశారు. మాచారెడ్డి, కామారెడ్డి, భిక్కనూ సభల్లో పాల్గొన్న కేటీఆర్.. శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అధికార పార్టీపై వివిధ వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ముఖ్యంగా కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌కు వ్యతిరేకంగా తొమ్మిది గ్రామాల రైతులు రోజుల తరబడి ఉద్యమించారు. ఈ పోరాటంతో కేసీఆర్ ప్రభుత్వం దిగొచ్చింది. ప్లాన్ రద్దు చేస్తున్నట్లు మున్సిపాల్టీలో తీర్మానం కూడా చేయించింది. ఆందోళన కారులకు ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే కావడంతో మరోసారి రైతు ఐక్య కార్యచరణ కమిటీ ప్రతినిధులు రంగంలోకి దిగారు. రద్దుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, లేదంటే తమ తరపున వంద మందితో నామినేషన్లు వేయిస్తామని హెచ్చరించారు. దీంతో కేటీఆర్ ఈ కమిటీ ప్రతినిధులను హైదరాబాద్‌కు పిలిపించుకొని మాట్లాడారు. ప్లాన్ రద్దుచేస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఇలాంటి హామీలను రైతులు ఎంతవరకు నమ్ముతారనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది

# బస్సు ప్రమాదంలో చనిపోయిన వారికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం



**అమరావతి, నవంబర్ 6 (సమ సమాజం):** విజయవాడ బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు ఏపీ సర్కార్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశించారు. అలాగే ఘటనపై విచారణ చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. విజయవాడ బస్టాండ్‌లో జరిగిన బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద ఘటనపై సీఎం జగన్‌కు అధికారులు వివరాలు అందజేశారు. ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తూ ఫ్లాట్‌ఫాం మీదకు దూసుకుపోవడంతో ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. ప్రమాదానికి దారి తీసిన కారణాలపై విచారణ చేయాలని సీఎం ఆదేశించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు వెంటనే పరిహారం అందించాలని, గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదం జరిగిందిలా.. విజయవాడలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో 12వ నెంబర్ ఫ్లాట్ ఫాంపైకి బస్సు దూసుకువెళ్లింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. విజయవాడ నుంచి గుంటూరు వెళ్లాల్సిన మెట్రో లగ్జరీ బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో ఫ్లాట్ ఫాంపైకి దూసుకువెళ్లిందని స్థానికులు చెబుతున్నారు. మృతుల్లో కండెక్టర్, ఒక మహిళ, 10 నెలల చిన్నారి ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి.. ప్రమాదంపై పరిశీలిస్తున్నారు.

# కష్టాల్లో ఉన్న తెలంగాణ ప్రజల్ని కేసీఆర్ ఎన్నో రకాలుగా ఆదుకున్నారు

**బిఆర్ఎస్ ఎంపీ నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం, నవంబర్ 6 (సమ సమాజం):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో మండల బూత్ కమిటీ సమావేశంలో బీఆర్ఎస్ ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాలేరు నియోజకవర్గంలో కందాల గెలుపు ఎవరు ఆపలేరు.. గేటు తాకనీయను అంటమంటే పాలేరు ప్రజలని అవమానించినటే.. ఖమ్మం జిల్లా ప్రజల్ని అవమానించినట్టే.. బీఆర్ఎస్ పార్టీని రెండు సార్లు గెలిపించారు మళ్లీ మూడో సారి కూడా గెలిపిస్తారు అనే నమ్మకం నాకుంది అని ఆయన తెలిపారు. పాలేరు ఎమ్మెల్యే కందల మీద ఎటువంటి మచ్చ లేదు.. కష్టాల్లో ఉన్న తెలంగాణ ప్రజల్ని ఎన్నో రకాలుగా ఆదుకోవాలని కృషి చేసినటువంటి వ్యక్తి మన కేసీఆర్ అని నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతు బాగుంటే రాజ్యం బాగుంటది అని రైతుల గురించి ఆలోచించిన వ్యక్తి కేసీఆర్ అని ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత భారతదేశంలో ఒక కేసీఆర్ ది.. రైతు పండించిన పంట అంత కేసీఆర్ ప్రభుత్వమే కొనుగోలు చేసింది అని ఆయన చెప్పుకొచ్చారు. ఒకప్పుడు ఆడబిడ్డ పుట్టింది అంటే ఇంటిల్లిపాది కన్నీళ్లు పెట్టుకునేవారు.. ఇప్పుడు ఆడపిల్ల పుట్టింది అంటే మా ఇంట్లో లక్ష్మీదేవి అని చెప్పుకునే స్థాయికి కేసీఆర్ తీసుకొచ్చారు.. ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా ఇవ్వటం అంటే అది పెద్ద గొప్ప విషయం భారతదేశంలో ఎక్కడా ఏ రాష్ట్రము ఇవ్వలేదు.. మాయమాటలు మోసం మాటలు చెప్పడానికి వచ్చారు వారికి తగిన బుద్ధి చెప్పాలి.. నాకు ఎంపీగా నిలుచున్నప్పుడు అత్యధిక మెజార్టీ ఇచ్చిన మండలం పాలేరు నియోజకవర్గం లోని నేలకొండపల్లి మండలం అని నామ నాగేశ్వరరావు వెల్లడించారు.

# యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి



**యాదగిరిగుట్ట, నవంబర్ 6 (సమ సమాజం):** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి దర్శించుకున్నారు. సోమవారం ఉదయం కుటుంబ సమేతంగా యాదాద్రికి చేరుకున్న ఇంద్రసేనారెడ్డి.. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వారిని వేదపండితులు ఆశీర్వదించగా, ఆలయ ఈవో గీతా.. తీర్థప్రసాదాలు అందజేశారు. బీజేపీ సీనియర్ నేత అయిన ఇంద్రసేనా రెడ్డి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. బీజేపీ నుంచి 1983, 1985, 1999లో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అక్టోబర్ 18న త్రిపుర గవర్నర్‌గా నియమితులయ్యారు. అదే నెల 26న గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# సిపిఐతో కాంగ్రెస్ పొత్తు ఖరారు



**నేరుగా సిపిఐతో రేవంత్ చర్చలు**

**కొత్తగూడెం సీటుకు ఒప్పుకున్న సిపిఐ**

**కలసి పోరాడుతామని ఇరు పార్టీల నేతల ప్రకటన**

**సిపిఎంతో కూడా చర్చిస్తానన్న రేవంత్ రెడ్డిం**

**హైదరాబాద్, నవంబర్ 6 (సమ సమాజం):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న కాంగ్రెస్ సిపిఐతో ఎట్టకేలకు పొత్తు కుదుర్చుకుంది. నిన్న మొన్నటి వరకూ సీపీఐ, సీపీఎం పార్టీలు కాంగ్రెస్‌తో కటీఫ్ అయ్యి.. ఒంటరిగా బరిలోకి దిగుతామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే.. కొన్ని నియోజకవర్గాల్లో కమ్యునిస్టుల ప్రభావితం చేస్తారని విశ్వసించిన కాంగ్రెస్ హైకమాండ్ మరోసారి.. సీపీఐతో సోమవారం నాడు చర్చలు జరిపింది. స్వయంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సీపీఐ ఆఫీసుకు వెళ్లి.. కీలక నేతలు కూనంనేని సాంబ శివరావు, చాడ వెంకటరెడ్డిలతో చర్చలు జరిపారు. సుమారు గంటపైగా జరిపిన ఈ చర్చలతో కాంగ్రెస్‌తో పొత్తుపై సీపీఐ ఓకే అన్నది. సుదీర్ఘ చర్చల అనంతరం పొత్తులో భాగంగా సీపీఐకి కొత్తగూడెంతో పాటు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు ఎమ్మెల్సీ సీట్లు ఇచ్చేందుకు అధిష్టానం అంగీకారం తెలిపింది. ఈ చర్చల అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సీపీఐతో కాంగ్రెస్ పార్టీ చర్చలు సఫలం అయ్యాయి. ఎఐఅఅ ఆదేశాలతో చర్చలు జరిపామని.. చివరికి ఒప్పందానికి వచ్చామన్నారు. తమతో కలిసి నడవడానికి సీపీఐ సిద్ధమైందన్నారు. కొత్తగూడెం నుంచి సీపీఐ పోటీచేస్తుందని.. నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సీపీఐ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అధిష్టానం ఓకే అన్నది కానీ.. నియోజకవర్గంలో నేతలు, కార్యకర్తలు ఎలా రియాక్ట్ అవుతారన్నదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చర్చల అనంతరం సీపీఐ ప్రధాన కార్యదర్శి నారాయణ మీడియాతో మాట్లాడారు. 'నెల క్రితం నిచ్చితార్థం అయింది. ఇప్పుడు పెళ్లి ముహూర్తం కుదిరింది. కేసీఆర్ చేతిలో నుంచి తెలంగాణని విముక్తి చేయడం మా లక్ష్యం. ఛత్తీస్ ఘడ్ లో కాంగ్రెస్ పాలన బాగుంది. రాజకీయాలకు మతాన్ని జోడిస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్, మజ్లీస్ మూడు ఒక్కటే. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య బంధం ఉంది కాబట్టే కవితని అరెస్ట్ చేయడం మానేశారు. బండి సంజయ్‌కు బండి కట్టి ఇంటికి పంపారు. కేసీఆర్ నియంతృత్వ పొకడకి వ్యతిరేకంగా పోరాడాలి. దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది. ఫామ్ హౌజ్ పాలనకి వ్యతిరేకంగా పోరాడాలని నారాయణ చెప్పుకొచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు అనివార్యం అయిందన్నారు. 'కాంగ్రెస్ అధికారం లోకి రావడానికి సానుకూల పవనాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ అనుకూల వాతావరణంను చూసి ఇతర పార్టీలు ఆర్టిఫీషియల్‌గా నడుచుకుంటున్నాయి. మునుగోడులో కూడా మేము బీజేపీని ఓడించడానికి పొత్తు పెట్టుకున్నాం. ప్రశ్నించే గొంతుక అసెంబ్లీలో ఉండాలి. తెలంగాణ ప్రజలు ఊపిరి పీల్చుకునే పరిస్తితి లేదు. తమ బాధలు చెప్పుకునే పరిస్తితి తెలంగాణలో లేదు. ప్రశ్నించే గొంతుకులను బీఆర్ఎస్ ప్రభుత్వం నొక్కేసింది. కేంద్రంలో నిరంకుశ పాలన ఉంటే అదే స్థాయిలో బీఆర్ఎస్ ఇక్కడ ఉంది. సీపీఎంతో కూడా ఏదో ఒక అవగాహన వస్తుందని అనుకుంటున్నాం. భవిష్యత్‌లో ఈ స్నేహం ఇలానే కొనసాగాలని అనుకుంటున్నాం. తప్పనిసరి పరిస్థితుల్లో కాంగ్రెస్‌తో కలిసి వెళ్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది' అని కూనంనేని చెప్పుకొచ్చారు. త్వరలోనే సీపీఎం నేతలతోనూ కాంగ్రెస్ హైకమాండ్, రేవంత్ రెడ్డి చర్చలు జరిపే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఇప్పటికే 17 మంది అభ్యర్థులను, మేనిఫెస్టోను కూడా ప్రకటించిన పరిస్థితుల్లో కాంగ్రెస్ జరిపే చర్చలు ఏ మాత్రం వర్కవుట్ అవుతాయన్నది ప్రశ్నార్థకంగా మారింది.

# దేశరాజధాని ఢిల్లీలో భూకంపం

**రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 5.6గా నమోదు**



**న్యూఢిల్లీ, నవంబర్ 6 (సమ సమాజం):** నేపాల్?లో 157 మందిని బలిగొన్న భూకంపం.. ఇప్పుడు ఢిల్లీని తాకింది. సాయంత్రం ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంతో సహా ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో భూ ప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 5.6గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. మూడు రోజుల్లో భూకంపాలు సంభవించడం ఇది రెండోసారి. ఢిల్లీలో భూమి కంపించడంతో ప్రజలు భయంతో ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే ఈ ప్రమాదంలో ప్రాణ, ఆస్తి నష్టాలు జరగలేదని అధికారులు తెలిపారు. నేపాల్ లో శుక్రవారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో 6.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. నేపాల్ లో ఏర్పడిన ప్రకంపనలు ఇప్పుడు ఢిల్లీకి వ్యాపించాయి.

# ఎంఐఎం ఒత్తిడితోనే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది



**పోలీసు వ్యవస్థను రాజకీయం చేసేశారు**

**ఉమ్మడి రాష్ట్రంలో పోలీసుల స్థితి బాగుండేది**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి**

**కాంట్రాక్టుల్లో ప్రధాన జోక్యం కేసీఆర్ కుటుంబానిదే..!**

**అవినీతికి ఉదాహరణగా తెలంగాణ ప్రభుత్వాన్ని చెప్పుకోవచ్చు**

**అవినీతి లేకుండా తెలంగాణ ప్రభుత్వం నడవడం లేదు**

**బీజేపీ ఛార్జ్ షీట్ కమిటీ ఛైర్మన్ మురళీధర్ రావు**

**హైదరాబాద్, నవంబర్ 6 (సమ సమాజం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎం ఒత్తిడితో పని చేస్తోంది అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో పోలీసులు పని చేస్తున్నారు.. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో పోలీసుల స్థితి బాగుండేది.. కానీ ఇప్పుడు పోలీసు వ్యవస్థను రాజకీయం చేసేశారు.. ఏమైనా అంటే బదిలీలు చేస్తామని బెదిరిస్తున్నారు.. ఇలాంటి వారికి తగిన ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని ఆయన చెప్పుకొచ్చారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది అని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇంఛార్జీ ప్రకాశ్ జవదేకర్ తెలిపారు. ఇలాంటి సర్కార్ దేశంలో లేదు.. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్ కు ప్రాజెక్టును అమ్ముకుంది.. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి.. అడ్డుకునేందుకు ఆటంకవాదులు ఉన్నారు.. తెలంగాణ ప్రభుత్వ పాలసీల వల్ల డ్రగ్స్, లిక్కర్ టెర్రరిజంకు చోటు దక్కింది అని ఆయన పేర్కొన్నారు. కట్టర్ ఇస్లామిక్ టెర్రరిజం మూలాల తెలంగాణలో ఉన్నాయి.. బంగ్లాదేశ్, బర్మా రోహింగ్యాలు మజ్లీస్ అండదండలతో పెరుగుతున్నారు.. స్లీపర్ సెల్స్ లాగా వారు పెరుగుతున్నారు.. %ళాఖీ×% తో లింకులు ఇక్కడ బయట పడ్డాయి.. ఎన్ఐఏ ఇక్కడ కొందరిని అరెస్ట్ చేసింది అని ప్రకాశ్ జవదేకర్ తెలిపారు. భారతదేశంలో అవినీతికి ఉదాహరణగా తెలంగాణ ప్రభుత్వాన్ని చెప్పుకోవచ్చు అని బీజేపీ ఛార్జ్ షీట్ కమిటీ ఛైర్మన్ మురళీధర్ రావు అన్నారు. అవినీతి లేకుండా తెలంగాణ ప్రభుత్వం నడవడం లేదు.. పిల్లర్లు కుంగిపోవడం ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి బయటపడింది.. ఎన్నికల ముందు భగవంతుడే అవినీతిని బయటపెట్టాడని అనిపిస్తుంది అని ఆయన తెలిపారు. రుణమాఫీ వడ్డీలకే సరిపడే పరిస్థితి.. పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేస్తానన్న కేసీఆర్ ఒక్క పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయలేదు.. దళిత ముఖ్యమంత్రి మొదలు దళిత బందు హామీ వరకు దగా చేశారు అని మురళీధర్ రావు చెప్పుకొచ్చారు. 2014, 2018మేనిఫెస్టో, ప్రజల మధ్య, అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను కేసీఆర్ విస్మరించారు అని మురళీధర్ రావు పేర్కొన్నారు. జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు లేవు.. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పనలో బీఆర్ఎస్ సర్కారు విఫలం అయ్యాయని ఆయన ఆరోపించారు. సింగరేణి వారసత్వ ఉద్యోగాలతో పాటు కారుణ్య నియామకాలు చేపడుతామని వాటిని విస్మరించారు.. సింగరేణిలో నిమ్స్ ను ఏర్పాటు చేస్తామని చేయలేదు.. వంద రోజుల్లో నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ఆ ఊసే లేదు.. అనేక అంశాలను ఛార్జ్ షీట్ లో పొందుపరిచామని బీజేపీ ఛార్జ్ షీట్ కమిటీ ఛైర్మన్ మురళీధర్ రావు అన్నారు. దేవాలయ భూములు తెలంగాణలో కబ్జా అయినంత దేశంలో ఎక్కడా జరగలేదు అని బీజేపీ నేత మురళీధర్ రావు చెప్పుకొచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో ఇప్పటి వరకు ఒక్క అడుగు ముందుకు వెయ్యలేదు.. తెలంగాణ అంటే లిక్కర్.. లిక్కర్ అంటే తెలంగాణ.. డ్రగ్స్ అంటే హైదరాబాద్.. హైదరాబాద్ అంటే డ్రగ్స్ అంటూ ఆరోపించారు. వీటన్నింటకీ కారణం బీఆర్ఎస్ సర్కారు.. ముఖ్యమంత్రి ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అందుబాటులో లేరు.. వ్యాపారం, కాంట్రాక్టుల్లో ప్రధాన జోక్యం కేసీఆర్ కుటుంబానిదేనని ఆయన పేర్కొన్నారు.

# పఠాన్ చెరులో హ్యాట్రిక్ విజయంతో గూడెం మహిపాల్ రెడ్డి

**బిఆర్ఎస్ జిల్లా నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.**



**పటాన్ చెరు, నవంబర్ 6 (సమసమాజం)** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న నేపథ్యంలో పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం బొంతపల్లి,వీరన్న గూడెం, దోమడుగు గ్రామాలలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించినారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గుమ్మడిదల మండలం నుండి ప్రాతినిధ్యం వహిస్తూ పార్టీ మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి అటు కేసీఆర్ ఇటు గూడెం మహిపాల్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని, మళ్లీ అధికారంలోకొచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలందరీ సహకారంతో పటాన్ చెరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందనీ. తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేద మహిళలందరికీ రూ.400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా కింద రూ.5 లక్షల రూపాయల బీమా సౌకర్యం, సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలందరికీ రూ.3000/- వేల జీవన భృతి,ఆరోగ్య రక్ష కింద రూ.15 లక్షల వరకు ఆరోగ్య శ్రీ ని వర్తింప చేస్తాం అని మేనిఫెస్టోని మండల బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు తెలియజేస్తూ జోరు ప్రచారాన్ని అందుకున్నారు.

# ప్రధాన సమాచార కమిషన్‌గా హీరాలాల్ సమారియా

## రాష్ట్రపతి సమక్షంలో సమారియా ప్రమాణం స్వీకారం



**న్యూఢిల్లీ,నవంబర్6(సమ సమాజం):** కేంద్ర సమాచార కమిషన్‌కు కొత్త ప్రధాన కమిషనర్‌గా హీరాలాల్ సమారియా బాధ్యతలు స్వీకరించారు. వైకే సిన్హా పదవీ కాలం అక్టోబర్ 3తో ముగియడంతో ఈ సీటులో ఖాళీ ఏర్పడింది. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ సమక్షంలో సమారియా ప్రమాణం స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దేశంలో ప్రధాన సమాచార కమిషనర్‌గా దళితులు బాధ్యతలు స్వీకరించడం ఇదే మొదటిసారి. ఈ అరుదైన ఘనతను సాధించారు హీరాలాల్ సమారియా. ఈయన ప్రధాన సమాచార కమిషనర్‌గా నియమితులైన తర్వాత, ఎనిమిది సమాచార కమిషనర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం ఇందులో ఇద్దరు సమాచార కమిషనర్లు ఉన్నారు.పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అక్టోబరు 30న సుప్రీంకోర్టు ఆదేశించడంతో రిక్రూట్‌మెంట్ ప్రక్రియ వేగవంతమైంది. రాజస్థాన్‌లోని భరత్‌పూర్ జిల్లాకు చెందిన సమారియా 1985 బ్యాచ్ ఐఏఎస్ అధికారిగా ఎంపికయ్యారు. ఇది జరగకపోతే సమాచార హక్కు చట్టం తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపింది సుప్రీం కోర్టు ధర్మాసనం. దీనికి సంబంధించిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం వెలువరించింది. దీంతో అన్ని రాష్ట్రాల నుండి దాఖలైన పోస్టులు, రాష్ట్ర సమాచార కమిషన్ పరిధిలోని ఖాళీలు, అక్కడ పెండింగ్‌లో ఉన్న మొత్తం కేసులతో పాటూ వివిధ అంశాలపై సమాచారాన్ని సేకరించాలని డిఓపిటిని ఆదేశించింది.

# 40 మందితో బీజేపీ ప్రచారకర్తల జాబితా విడుదల

### విజయశాంతికి దక్కని చోటు



**హైదరాబాద్, నవంబర్ 6 (సమ సమాజం):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ 40 మంది నాయకులతో ప్రచారకర్తల జాబితాను విడుదల చేసింది. ఇందులో 21 మంది బీజేపీ జాతీయ నాయకులు ఉండగా.. 19 మంది రాష్ట్ర బీజేపీ నాయకులు ఉన్నారు. అయితే మాజీ ఎంపీ విజయశాంతికి ఈ జాబితాలో చోటు దక్కలేదు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా కేంద్ర మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు రాజ్?నాథ్ సింగ్, నితిన్ గడ్కరీకి స్థానం కల్పించింది. అలాగే యడ్యూరప్ప, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, పీయూష్ గోయల్, నిర్మలా సీతారామన్, స్మృతి ఇరానీ, పురుషోత్తం రూపాల, అర్జున్ ముండా, భూపేంద్ర యాదవ్, సాధ్వి నిరంజన్ జ్యోతి, మురుగన్, ప్రకాశ్ జవదేకర్, తరుణ్ చుగ్, సునిల్ బన్సల్, అర్వింద్ మీనన్, రవికిషన్, ఏపీకి చెందిన నేత పురంధేశ్వరిని నియమించింది. ఇదిలా ఉండగా కేవలం తెలంగాణకు చెందిన 19 మంది నేతలకు స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో పార్టీ చోటు కల్పించింది.

# డబ్బు, కమీషన్ల కోసమే మేడిగడ్డ ప్రాజెక్టును కట్టారు



**జయశంకర్ భూపాలపల్లి,నవంబర్6(సమ సమాజం):** రాష్ట ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టును డబ్బు, కమీషన్ల కోసం తొందరగా పూర్తి చేయడం వల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం విమర్శించారు.అందుకే బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజాస్వామ్య తెలంగాణను ఏర్పాటు చేసేందుకే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్‌ను ఓడించకపోతే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని.. ఓడించగలిగితేనే భవిష్యత్‌లో పురోగతినే ఉంటుందని కోదండరాం అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజీ గురించి నిపుణుల కమిటీలు చెప్పిన విషయాలు తప్పని చెప్పే రాష్ట్ర ప్రభుత్వం.. అసలు జరిగిన విషయం చెప్పక పోవడమే చోద్యంగా ఉందన్నారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని కోదండరాం డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించినపుడు.. 7వ బ్లాక్‌లో 20 పియర్, బ్రిడ్జ్ కుంగిపోయి గేట్ వంగి పోయి కనబడినట్లు తెలిపారు. బ్లాక్ మొత్తం 10 మీటర్ల లోతు నుంచి బేస్ ఏర్పాటు చేసి పియర్లు నిర్మించారని, దానివల్ల మొత్తం బ్లాక్ కొత్తగా నిర్మాణం చేపట్టవలసి వస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిపుణులు ఏమీ చూడకుండానే నష్టం వాటిల్లిందని చెప్పారని బ్రిడ్జ్‌కు ఉన్న రెండు పలకల మధ్య ఏర్పడిన ఖాళీ స్థలం నుంచి చూస్తే ఏం తెలుస్తుందని అధికారులు అనడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కట్టిన ప్రాజెక్టులు, డ్యామ్‌లు పటిష్ఠంగా ఉన్నాయని.. కానీ నాలుగేళ్లకే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని పేర్కొన్నారు. రూ.లక్షల కోట్ల ప్రజాధనం వృధా చేసిన కారకులు ఎవరో గుర్తించి శిక్షించాలని.. నిపుణులతో కూడిన జ్యూడీషియరి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని కోదండరాం డిమాండ్ చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ నిరంకుశ పాలన అంతం కావడానికి తెలంగాణ జన సమితి కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం జరిగిందని కోదండరాం తెలిపారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్న క్రమంలో ఆ పార్టీకి తమ తరఫున 6 ప్రతిపాదనలు ప్రతిపాదించామని అన్నారు. అందుకు ఆ పార్టీ ఒప్పుకుందని చెప్పారు. విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వాలిఉపాధి ఉద్యోగ కల్పన జరగాలి. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారం కొత్త ఉద్యోగాలు ఇవ్వాలి.చిన్న సూక్ష్మ కుటీర పరిశ్రమలకు తోడ్పాటు అందించాలి.కౌలు రైతులకు ఆదాయ భద్రత కల్పించాలి.రాజ్యాంగం ప్రకారం పాలన జరగాలి.ఉద్యమ కారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. ఈ అరు ప్రతిపాదనలు ప్రతిపాదించగా కాంగ్రెస్ అధిష్ఠానం ఒప్పుకుందని కోదండరాం తెలిపారు. తెలంగాణలో ఈ పాలన అంతం కావడానికి ప్రజలు చైతన్యం కావాలని విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డపై వాస్తవ సమాచారం ప్రభుత్వం ఇంకా కమిటీకి ఇవ్వలేదని.. కేసీఆర్ పాలన కాళేశ్వరం ప్రాజెక్ట్ చూస్తే తెలుస్తుందన్నారు. కాగా కొన్ని రోజుల క్రితం కాళేశ్వరం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ వంతెన కొంతమేర కుంగిపోవడం రాజకీయంగా పెద్ద చర్చకు దారి తీసింది. దీంతో మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి పనులు, మరమ్మతులపై ఎల్ అండ్ టీ సంస్థ ప్రతినిధులు దృష్టి సారించారు. బ్యారేజీలోని దెబ్బతిన్న ప్రాంతాల్లో మరమ్మతులకు అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే కాళేశ్వరం జలాశయంలోని అన్ని బ్యారేజిలు ఖాళీ అయ్యాయి. బ్యారేజిలో నీటి నిల్వ తగ్గింపు చేసిన అధికారులు.. ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న నీటిని ఏడో బ్లాక్?కు తాకకుండా మళ్లింపు చేస్తున్నారు. పై నుంచి 26వేల500 క్యూసెక్కుల ప్రవాహం రాగా.. 57గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. 10 రోజులుగా గేట్లను ఎత్తివేస్తున్న అధికారులు.. దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల బ్యారేజీకి సంబంధించి రెండు పియర్ల వద్ద బుంగలు ఏర్పడడంతో అప్రమత్తమైన ఇంజినీరింగ్ అధికారులు.. తాత్కాలికంగా కట్టడి చేశారు. కొన్ని రోజుల నుంచి 10, 8, 7 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తుండగా ఆదివారం సాయంత్రం ఒక్క గేటుకు పరిమితం చేశారు. దీంతో దిగువకు స్వల్పంగా ప్రవాహం వెళ్లింది. కొన్ని రోజుల క్రితం కాళేశ్వరం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ వంతెన కొంతమేర కుంగిపోవడం రాజకీయంగా పెద్ద చర్చకు దారి తీసింది. శనివారం రోజు సాయంత్రం భారీ శబ్దంతో బీ-బ్లాకులోని 18, 19, 20, 21 పిల్లర్ల మధ్య వంతెన ఒక అడుగు మేర కుంగిపోయింది. బ్యారేజీ 20వ పిల్లర్ కుంగడంతోనే పైన వంతెన కూడా కుంగి పోయింది.బ్యారేజీ పొడవు 1.6 కిలో మీటర్లు ఉండగా కుంగిన ప్రాంతం మహారాష్ట్రవైపు నుంచి 356 మీటర్ల సమీపంలో ఉంది. నీటి పారుదల శాఖ ఇంజినీర్లు డ్యామ్ పరిసరాల్లో అలర్ట్ ప్రకటించి. మహారాష్ట్ర- తెలంగాణ రాష్ట్రాల మధ్య బ్యారేజీపై రాకపోకలు నిలిపివేశారు. ఒకవైపు మేడిగడ్డ వివాదం ముగియక ముందే కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన అన్నారం(సరస్వతి) బ్యారేజీ దిగువన సీపేజీ(బుంగలు) రావడం అధికారులను ఆందోళనకు గురి చేసింది. ఈ నేపథ్యంలోనే బ్యారేజీకి సంబంధించి బ్లాక్ బి-4లోని 38, 42 పియర్‌ల వద్ద వెంట్ ప్రదేశాలలో సీపేజీ(బుంగలు) రావటం మొదలయ్యాయి. రెండు చోట్ల బుంగలు ఎక్కువగా ఉండటంతో ఇంజినీర్లు తగిన చర్యలు చేపట్టారు. వాటిని అరికట్టేందుకు ముందు జాగ్రత్త చర్యగా రింగ్‌బండ్ వేశారు. దీంతో అధికారులు రెండు చోట్ల రెండు మూడు అంగుళాల మేర సీపేజీ ఉన్నట్లు పేర్కొన్నారు. ఇసుక తేలకపోవడంతో ప్రమాదం లేదని వారు వివరించారు. పడవల ద్వారా సీపేజీ ఏర్పడిన ప్రాంతాలకు చేరుకొని ఇసుక సంచులతో, బండ రాళ్లతో అడ్డుకట్ట వేశారు. సుమారుగా 2,000 బస్తాలను బుంగలపై వేసిన ఇంకా పరిస్థితి అదుపులోకి రాలేదు.

# కాంగ్రెస్, సీపీఐ మధ్య కుదిరిన పొత్తు



చీఫ్ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇద్దరి మధ్య ఒక ఒప్పందానికి వచ్చామని ఆయన తెలిపారు. మోడీ, కేసీఆర్ వల్ల ప్రజాస్వామ్యం (మొదటి పేజి తరువాయి) ప్రమాదంలో పడింది అని ఆయన పేర్కొన్నారు. ఇండియా కూటమిని గెలిపించాలని పొత్తులు పెట్టుకున్నాము.. ఇక, సీపీఎంతో కూడా చర్చలు జరుగుతున్నాయి.. ఆ చర్చలు కూడా ఫలిస్తాయి అనుకుంటున్నాను అని టీపీసీసీ చీఫ్ చెప్పారు. నాకు ఆ ఆశ ఉంది.. తప్పని పరిస్థితులు వాళ్లకు చెప్పినం.. సహకరించండి అని ఆడిగాము.. పెద్ద మనసుతో అంగీకారం వ్యక్తం చేశారు.. ఎన్నికల తర్వాత రెండు ఎమ్మెల్సీ పదవులు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇక, తెలంగాణ జన సమితి అధినేత కోదండరాం పార్టీతో పాటు సీపీఐతో కలిసి పని చేస్తామని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తెలిపారు. సహకరించినదుకు ధన్యవాదాలు.. సమన్వయం కోసం కమిటీ.. చట్టసభల్లో సీపీఐ ఉండాలి.. సెక్యులర్ శక్తులకు మంచి ఇండికేషన్ ఇవ్వాలని ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. అలాగే, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఓ ప్రతిపాదన తో వచ్చారు అని ఆయన తెలిపారు. స్వతహాగా రేవంత్ రెడ్డి నాకు మంచి మిత్రుడు అని ఆయన చెప్పారు. రాజకీయ అనివార్యత దృష్టితో కలిసి పని చేయాలని నిర్ణయం తీసుకున్నాం.. సీపీఐ గొంతు అసెంబ్లీలో వినిపించాలి అనేది మా ఉద్దేశం.. కాంగ్రెస్ కి సానుకూల వాతావరణ ము ఉంది.. కర్ణాటకలో మాదిరిగా తెలంగాణలో కాంగ్రెస్ గెలవాలి అని ఆయన అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మిత్రులుగా మారారు.. తెలంగాణలో ప్రజల ఫిర్యాదులు వినే పరిస్థితి లేదు.. ఆర్టీసీలో సంగం లేకుండా కేసీఆర్ చేశారు.. మోడీకి తక్కువేం కాదు కేసీఆర్.. నిర్బంధ ఎదుర్కోవడానికి ప్రజలు సిద్ధంగా లేరు.. సీపీఎంతో కూడా మైత్రి ఉండాలి అని చర్చ చేస్తున్నామని కూనంనేని సాంబశివరావు చెప్పుకొచ్చారు. ఇక, సీపీఐ నారాయణ మాట్లాడుతూ.. నెల రోజుల క్రితం నిచ్చితార్థం జరిగింది.. ఇవాళ పెళ్లి జరిగింది అంటూ వ్యాఖ్యనించారు. కేసీఆర్ నుండి విముక్తి పొందాలి తెలంగాణ సమాజం.. సీట్లు ఎన్ని ఇచ్చారు అనేది కాదు.. మోడీ నుండి దేశం కాపాడాలి అని ఆయన కోరారు. అలాగే, చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్..మద్దతు ఇచ్చింది సీపీఐ.. మిత్రుత్వం కొనసాగుతుంది అని ఆయన పేర్కొన్నారు.

# రైతు కళ్లల్లో ఆనందమే ప్రభుత్వం లక్ష్యం

### హామీలు నెరవేర్చడంలో ఎక్కడా వెనుకంజ లేదు ● మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌తో సమానం ● ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి



**అమరావతి, నవంబరు 6 (సమ సమాజం):** ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఎక్కడా వెనుకంజ వేయడం లేదు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.. మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌తో సమానం అంటూ ప్రభుత్వం చెప్పుకొస్తుంది. మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని పక్కాగా అమలుచేస్తోంది ప్రభుత్వం. ఇప్పటి వరకూ 98 శాతం హామీలు నెరవేర్చామంటుంది. నవరత్నాలతో పాటు ఇతర హామీలు కూడా నెరవేర్చినట్లు చెబుతుంది. ఇక రైతుల విషయంలో వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా పంట పెట్టుబడి కోసం ప్రతియేటా పెట్టుబడి సాయం అందిస్తుంది. రైతులకు పెట్టుబడిన సాయం అందించడంతో పాటు పంటనష్టపోయిన రైతులకు పరిహారం, ఏ యేడాది పంటనష్టాన్ని అదే ఏడాదిలో ఇవ్వడం వంటి కార్యక్రమాలతో ముందుకెళు ంది. ఇప్పటికే వరుసగా నాలుగేళ్ల నుంచి రైతు భరోసా అమలుచేస్తున్న వైఎస్సార్‌సీపీ చివరి ఏడాది రెండో విడత నిధుల విడుదలకు సిద్దమైంది. రబీ సాగు పెట్టుబడి కోసం రైతులకు నిధులు అందించనుంది. వైఎస్సార్ రైతు భరోసా ద్వారా ప్రభుత్వం రైతులకు ఆర్థిక సాయం అందిస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రెండో విడత వైఎస్సార్ రైతు భరోసా నిధులను సీఎం జగన్ విడుదల చేయనున్నారు. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో పర్యటించనున్న సీఎం జగన్.. అక్కడ జరిగే బహిరంగ సభలో రైతు భరోసా రెండో విడత నిధులను బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇప్పటికే మొదటి విడతలో 52.57 లక్షల మంది రైతులకు 7500 చొప్పున 3వేల942.95 కోట్లను అందించింది. రెండో విడత పెట్టుబడి సాయం కోసం ఒక్కో రైతుకు 4 వేల కోట్లు విడుదల చేయనుంది.మొత్తం 53.53 లక్షల మంది రైతుకు 2204.77 కోట్ల నిధులను సీఎం జగన్ విడుదల చేయనున్నారు. ప్రతి యేటా మూడు విడతల్లో మొత్తం 13,500 రూపాయిలు చొప్పున ఒక్కో రైతుకు పెట్టుబడి సాయం అందిస్తుంది ప్రభుత్వం. మొదటి విడతలో 7,500.. రెండో విడతలో 4వేలు, మూడో విడతలో 2వేలు సాయం అందిస్తుంది. వెబ్ ల్యాండ్‌లో ఉన్న వివరాల ఆధారంగా అర్హత ఉన్న భూ యాజమానులతో పాటు దేవాదాయ, అటవీ భూములను సాగుచేసే వారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లోని కౌలు రైతులకు కూడా పెట్టుబడి సాయం అందిస్తుంది. మొత్తం నాలుగున్నరేళ్లలో రేపు విడుదల చేస్తున్న నిధులతో కలిసి ఇప్పటి వరకూ సగటున 53.53 లక్షల మంది రైతులకు 33 వేల 209 కోట్లు పెట్టుబడి సాయం అందించింది.

# కేసీఆర్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం



**హైదరాబాద్, నవంబర్ 6 (సమ సమాజం):** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. అప్రమత్తంగా వ్యవహరించిన పైలెట్ వెంటనే లోపాన్ని గుర్తించి హెలికాప్టర్‌ను తిరిగి ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు క్షేమంగా మళ్లించాడు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి హెలికాప్టర్‌లో దేవరకద్రకు బయలుదేరిన కాసేపటికే ఈ ఘటన చోటుచేసుకుంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని దేవరకద్ర, నారాయణపేట, మక్తల్, గద్వాల్ నియోజకవర్గాల్లో? జరిగే ప్రజా ఆశీర్వాద సభల్లో ఇవాళ సీఎం కేసీఆర్ ఓటర్లను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. హెలికాప్టర్‌లో సాంకేతిక లోపంతో ఆయన పర్యటన ఆలస్యమైంది. అయితే సీఎం తన పర్యటనను రద్దు చేసుకోలేదని, మరో హెలికాప్టర్ రాగానే యథావిధిగా కొనసాగిస్తారని అధికారులు తెలిపారు.

# రైలులో బాణాసంచా కలకలం

**కాకినాడ, నవంబర్ 6 (సమ సమాజం):** విశాఖ-తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో బాణసంచా కలకలం చెలరేగింది. తుని స్టేషన్‌లో రైలు ఆగిన సమయంలో ఎస్3 బోగీలో బాణసంచా పేలి పొగలు, శబ్దం వచ్చాయి. పేలుళ్లతో ప్రయాణికులు ఆందోళన చెందారు. బాణసంచాను ప్రయాణికులు కాళ్లతో బయటకు తీసేశారు. చైన్ లాగి రైలును నిలిపివేశారు. రైల్వే అధికారులు, ఆర్పీఎఫ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. రైలు బయలుదేరిన తర్వాత మరోసారి రైలు నిలిపివేసి తనిఖీలు చేశారు. ఎటువంటి ప్రమాదం లేకపోవడంతో తుని నుంచి రైలు గమ్యస్థానానికి బయలుదేరింది.

# అవినీతిలో కూరుకుపోయిన బిఆర్ఎస్

### ఛార్జ్‌షీటు విడుదల చేసిన బిజెపి నేత జవదేకర్

**హైదరాబాద్,నవంబర్6(సమ సమాజం):** బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని బీజేపీ జాతీయ నేత ప్రకాశ్ జవదేకర్ ఆరోపించారు. బీఆర్ఎస్ లాంటి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, కుటుంబ పాలనపై బీజేపీ ఛార్జ్‌షీటు విడుదల చేసింది. అనంతరం జవదేకర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు ప్రాజెక్ట్‌ను అమ్ముకుంది. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వ పాలసీల వల్ల డ్రగ్స్, లిక్కర్ టెర్రరిజంకు చోటు దక్కింది. కట్టర్ ఇస్లామిక్ టెర్రరిజం మూలాలు తెలంగాణలో ఉన్నాయి. బంగ్లాదేశ్, బర్మా రోహింగ్యాలు మజ్లీస్ అండదండలతో పెరుగుతున్నారు. స్లీపర్ సెల్స్ లాగా వారు పెరుగుతున్నారు. పీఎఫ్ఐ తో లింకులు ఇక్కడ బయటపడ్డాయి. ఎన్ఐఏ ఇక్కడ కొందరిని అరెస్ట్ చేసిందని జవదేకర్ చెప్పుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎం ఒత్తిడితో పని చేస్తోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో పోలీసులు పని చేస్తున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో పోలీసుల స్థితి బాగుండేది. కానీ ఇప్పుడు పోలీసు వ్యవస్థను రాజకీయం చేసేశారు.

# బిజెపి లేకుంటే తెలంగాణ ఎక్కడిది



**కరీంనగర్,నవంబర్6(సమసమాజం):** బీజేపీ సహకారం లేకుంటే తెలంగాణ వచ్చేదా అని కరీంనగర్ బీజేపీ అభ్యర్థి, ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. ఆనాడు బిజెపి మద్దతుతోనే పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదం పొందిందని అన్నారు. కరీంనగర్ బీజేపీ అభ్యర్థిగా బండి సంజయ్ నామినేషన్ వేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'రైతులు, నిరుద్యోగులు కోసం కొట్లాడితే నాపై ముప్పై కేసులు పెట్టారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ నిధులు, నేషనల్ హైవే నిధులు నేనే తీసుకొచ్చానని అన్నారు.. గ్రామపంచాయతికి నిధులు కూడా కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ మీటింగ్‌కు ప్రజలెవరూ రావడం లేదు. కాళేశ్వరం రిపోర్టు కరెక్ట్ కాదా?, కాళేశ్వరం పిల్లర్లకి పగుళ్లు వచ్చినవి నిజం కాదా అని ప్రశ్నించారు. కరీంనగర్ ఎన్నికల పలితాల కోసం యావత్ తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారు. మీ కోసం కొట్లాడిన వారిని అసెంబ్లీకి పంపాలి. మంత్రి గంగుల కమలాకర్ బాధితుల సంఘం ఏర్పాటు చేసే పరిస్థితి కరీంనగర్‌లో ఉందన్నారు. ల్యాండ్ కబ్జాలకు కేరాఫ్ గంగుల కమలాకర్, అతని అనుచరులు ఉన్నారు. ప్రతి ఇంటి నుంచి ఛత్రపతి శివాజీ, ఝూన్సీ లక్ష్మీబాయిలు రావాలి. కరీంనగర్‌లో బీఆర్ఎస్ గెలిస్తే వచ్చే మేయర్ ఎంఐఎంకి ఇవ్వాలని ఒప్పందం కుదిరిందని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. ధర్మం కోసం పోరాడే పార్టీ బీజేపీ అని ఎంపీ, కరీంనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పగించాక పార్టీని పరుగులెత్తించానని చెప్పారు. తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో దుబ్బాక, జీహెచ్ఎంసీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 150 రోజుల పాటు ప్రజా సంగ్రామ యాత్ర చేసి కాషాయ జెండాను తెలంగాణవ్యాప్తంగా రెపరెపలాడించానన్నారు. బీజేపీ కార్యకర్తలు ఒక్కొక్కరు 10 ఓట్లు వేయించాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా పోరాడితే తనపై మతతత్వ వాది అని ముద్ర వేసే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. రాజాసింగ్, నేను ధర్మం కోసమే పోరాడుతామని, ఎన్నికలు ఉన్నా, లేకున్నా తాము కాషాయ జెండాను వదిలి పెట్టమని స్పష్టం చేశారు. హిందువుల ఓట్లను బీజేపీ ఓటు బ్యాంకుగా మార్చడంలో సఫలయ్యామని పేర్కొన్నారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థుల కోసం కొట్లాడితే తనపై అక్రమ కేసులు బనాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ ఎన్నికల ఫలితాల కోసం యావత్ తెలంగాణ ఎదురుచూస్తోందని అన్నారు. ప్రజల కోసం కొట్లాడిన వారిని అసెంబ్లీకి పంపాలని పిలుపునిచ్చారు. బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, మన ఓటు బ్యాంకు దమ్మేంటో చూపించాలని పేర్కొన్నారు.

# ఈనెల 13న దీపావళి సెలవు దినం

### ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

**అమరావతి,నవంబర్6(సమ సమాజం):** దీపావళి పర్వదినంను పురస్కరించుకుని ఈనెల 13వ తేదీ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవు దినంగా ప్రకటించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి తెలియజేశారు.ఈమేరకు సోమవారం రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 13వ తేదీన సోమవారం రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవు దినంగా ప్రకటించింది. ఈ విషయాన్ని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి తెలియజేశారు. నవంబర్ 11 రెండో శనివారం, 12 ఆదివారం కావడంతో ఒకేసారి పండుగకు మూడు సెలవులు వచ్చినట్లయింది. ఈ మేరకు ప్రభుత్వం దీపావళి సెలవు తేదీలో మార్పు చేసింది. ఇంతకుముందు ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన సెలవుల జాబితా ప్రకారం దీపావళి సెలవు నవంబర్ 12న ఉంది. తాజాగా దీపావళి పండుగ సెలవును ఈ 13వ తేదీకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నోటిఫికేషన్ సైతం విడుదల చేసింది. దాంతో సాధారణ సెలవులు, ఆప్షనల్ సెలవుల జాబితాలో మార్పు జరిగింది. నవంబర్ 13ను ఆప్షనల్ హాలిడే బదులుగా జనరల్ హాలీడేగా సర్కార్ ప్రకటించింది.

# కాంగ్రెస్ పార్టీయే తెలంగాణ భవిష్యత్

**వికారాబాద్,నవంబర్6(సమ సమాజం):** కాంగ్రెస్ పార్టీయే తెలంగాణ భవిష్యత్ అని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం రాబోతుందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ యువతకు ఉద్యోగాలు అందించేందుకు జరుగుతున్న పోరాటమే ఈ ఎన్నికలు. ఇవి మన భవిష్యత్తును తీర్చిదిద్దు తాయని రేవంత్ పేర్కొన్నారు.వికారాబాద్ జిల్లా కొడంగల్ లో ఆయన సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్న రేవంత్ అనంతరం తన నియోజకవర్గానికి వెళ్లారు. కొడంగల్ హెలీప్యాడ్ నుంచి నేరుగా గడీబాయి శివాలయానికి చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజల అనంతరం భారీ వాహన శ్రేణితో సభా ప్రాంగణానికి వెళ్లారు. అక్కడ ప్రసంగం అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆర్వో కార్యాలయానికి వెళ్లారు. నిబంధనలను అనుసరించి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల్లో తనను గెలిపిస్తే కొడంగల్ కు కృష్ణా జలాలు తీసుకొస్తామని రేవంత్ చెప్పారు. ఇక్కడ బీఎస్సీ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని వివరించారు. కొడంగల్ లో ప్రతి బిడ్డా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడేనని, కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. 'రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది. కొడంగల్ బిడ్డకు రాష్ట్ర నాయకత్వం లభించబోతోంది. అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ ప్రజల కష్టాలు తీరుస్తానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల్లో తనను మెజార్టీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి కొడంగల్ ప్రజలకు పిలుపు నిచ్చారు. కర్ణాటక పీసీసీ అధ్యక్షుడికి లక్షా 20 వేల మెజార్టీ వచ్చిందని, కొడంగల్ తనకు అంతకంటే ఎక్కువ మెజార్టీ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ అధిష్టానం తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది ప్రజల కోసమేనని, తన కోసం కాదని అన్నారు. కొడంగల్ లో గతంలో బీఆర్ఎస్ ను గెలిపించినా అభివృద్ధి జరగలేదని విమర్శించారు. 'కొడంగల్ లో పోటీ చేయాలని కేసీఆర్, కేటీఆర్ కు సవాల్ విసిరినా స్వీకరించలేక పోయారు. ఐదేళ్లలో ఏమైనా అభివృద్ధి జరిగిందా.? కొడంగల్ ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ మళ్లీ ఓట్లు ఎలా అడుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ను కొడంగల్ ప్రజలు కడుపులో పెట్టుకుని చూసుకుంటే ఆయన ఇక్కడి అభివృద్ధిని విస్మరించారని రేవంత్ మండిపడ్డారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యే ఒక్కసారైనా కొడంగల్ అభివృద్ధి గురించి మాట్లాడారా.? అని ప్రశ్నించారు. తనకు పదవి లేకపోయినా ఇక్కడి ప్రజలు అండగా నిలబడ్డారని, ఇప్పుడు కూడా ఆ మద్దతు అలాగే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కొడంగల్ ఆత్మ గౌరవం కోసం శాసనసభలో తాను పోరాడినట్లు గుర్తు చేశారు. 'చీలిపోతే కూలిపోతాం.. కూలిపోతే జీవితాలు నాశనం అవుతాయి.' అని అన్నారు. ఈ ఎన్నికలు కొడంగల్ - కేసీఆర్ కు మధ్య జరుగుతున్నాయని, చరిత్రను తిరగరాస్తాయని పేర్కొన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ, జూనియర్ కాలేజీ ఇవ్వకుండా సీఎం కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు.

# రాములమ్మకు అవమానం తప్పదా.?



(మొదటి పేజీ తరువాయి) పిలుచుకుంటారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికీ బోలెడంత మంది అభిమానులు ఉన్నారు. అంతటి ఫాలోయింగ్ ఉన్న ఆమె పట్ల పువ్వు పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇది వ్యూహాత్మకమా? లేదంటే పక్కా ప్లాన్‌తో ఇలా చేశారో తెలియదు గానీ.. బీజేపీ స్టార్ క్యాంపెయినర్ లిస్టులో రాములమ్మ ఊసే కనిపించలేదు. ఒకప్పుడు కాంగ్రెస్‌లో ఆమె స్టార్ క్యాంపెయినర్. అలాంటిది కాషాయ పార్టీ మాత్రం ఆమెను పక్కనపెట్టేసింది. దీనికి ఈ పార్టీ సీనియర్లు కొందరు గట్టు దాటడమే కారణంగా తెలుస్తోంది. ఇటీవల కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఊహించని విధంగా హస్తం గూటికి చేరిపోయారు. అదే కోవలో విజయశాంతి కూడా ఉన్నట్లు కమలం పార్టీ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే బీజేపీ స్టార్ క్యాంపెయినర్ లిస్టులో రాములమ్మకు చోటు దక్కనట్లుగా సమాచారం. 40 మందితో బీజేపీ లిస్టు.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున 40 మంది ప్రచారం చేయనున్నారు. ఈ లిస్ట్‌లో ప్రధాని మోదీ, నడ్డా, రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్, కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప సహా పలువురు జాతీయ నేతలు ఉన్నారు. క్యాంపెయినర్ లిస్ట్‌లో రాష్ట్రం నుంచి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల, రాజాసింగ్, లక్ష్మణ్, డీకే అరుణ, ఎంపీ అర్వింద్, జితేందర్ రెడ్డి, కొండా విశ్వేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు. బీజేపీ స్టార్ క్యాంపెయినర్ లిస్టులో విజయశాంతికి చోటు దక్కలేదు. పైగా అభ్యర్థిగా ఏ నియోజకవర్గం కూడా కేటాయించలేదు. మరీ బీజేపీలో ఉంటారా? లేదంటే గట్టు దూకేస్తారో మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది.

# మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ దాఖలు



(మొదటి పేజీ తరువాయి) అభిమానులతో కలిసి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 1994 నుంచి వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వస్తున్నారు. 1994లో తొలిసారి వర్ధన్నపేట నుంచి గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టారు. 1999, 2004లో కూడా అదే నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అయితే 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో వర్ధన్నపేట ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానంగా మారింది. అప్పటివరకు ఉన్న చెన్నూరు నియోజకవర్గం పాలకుర్తిగా అవతరించింది. 2009 సాధారణ ఎన్నికల్లో దయాకర్ రావు పాలకుర్తి నుంచి పోటీ చేసి నాలుగోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014, 2018లో కూడా పాలకుర్తి నుంచి విజయం సాధించారు.

# బస్సు ప్రమాదం చాలా ఆందోళనకు గురిచేసింది : పురందేశ్వరి



(మొదటి పేజీ తరువాయి) ప్రమాదం ఆందోళనకు గురి చేసిందని ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి అన్నారు. సోమవారం విజయవాడలో జరిగిన బస్సు ప్రమాదంపై మీడియాతో మాట్లాడుతూ ఈ బస్టాండ్‌కు నిత్యం వేలాది మంది ప్రయాణం నిమిత్తం ప్రయాణికులు వస్తుంటారన్నారు. అటువంటి బస్టాండ్‌లో ఈ తరహా సంఘటన చోటు చేసుకోవడం ముగ్గురు మృతి చెందడం బాధాకరమన్నారు. జరిగిన సంఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహకారాన్ని అందించాలని... ఈ తరహా సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని పురందేశ్వరి డిమాండ్ చేశారు.

# చిల్లర మాటలకు లొంగిపోవద్దు : మంత్రి కేటీఆర్



(మొదటి పేజీ తరువాయి) ఎటూ చూసినా సాగునీరు, తాగురు సమృద్ధిగా కరెంటు, సుభిక్షంగా పంటలు పండుతున్నాయని, కడుపునిండా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ ఒక్కసారి కూడా కులాల పేరుతో కుంపట్లు పెట్టలేదని, మతాల పేరుతో మంటలు పెట్టలేదని చెప్పారు. ప్రాంతం పేరుతో పంచాయతీలు పెట్టే ప్రయత్నం చేయలేదని తెలిపారు. అభివృద్ధే కులంగా, సంక్షేమమే మతంగా పరిపాలన సాగించారని వెల్లడించారు. అలాంటి నాయకుడిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. బీఆర్ఎస్‌ను ఓడించేందుకు చాలా మంది చాలా ప్రయత్నాలు, ప్రయోగాలు చేస్తున్నారని విమర్శించారు. మన బతుకులు బాగుచేసిన, తాగు నీరు, సాగునీరు ఇచ్చి మన కండ్లముందే వ్యవసాయాన్ని బాగుచేసిన కేసీఆర్ గురించి తప్ప మరొకరి గురించి ఆలోచించాల్సి అవసరం లేదన్నారు. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్, బీజేపీ చేతిలో పెడితే ఆగమైతదని చెప్పారు. ఈ ఎన్నిల్లో సిరిసిల్ల నుంచి మొదలయ్యే జైత్రయాత్రతో రాష్ట్రంలో బీఆర్ఎస్ సెంచరీ దాటాలని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. సిరిసిల్ల జిల్లాలోని నాలుగు జిల్లాలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలని చెప్పారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. ఏది మంచి, ఏది చెడో సిరిసిల్ల ప్రజలకు తెలుసని మంత్రి కేటీఆర్ అన్నారు.

# స్పీడు పెంచిన కాంగ్రెస్సు



(మొదటి పేజీ తరువాయి) మాట్లాడుతూ 15 తర్వాత కాంగ్రెస్ స్పీడ్ ఎవరూ ఆపలేరన్నారు. బీఆర్ఎస్ చెప్పుకోవడానికి ఏ అంశంపై లేక మళ్లీ తెలంగాణ వాదాన్నే ముందుకు తీసుకొస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి విషయంలో ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. సోనియా, రాహుల్, మల్లికార్జున ఖర్గే ఆలోచించి, అందరి అభిప్రాయాలు తీసుకొని ముఖ్యమంత్రిని డిసైడ్ చేస్తారని వెల్లడించారు. కేసీఆర్ తొమ్మిది కిస్తీల ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం మళ్ళీ రాదని బీఆర్ఎస్‌కు భయం, అనుమానం పట్టుకుందన్నారు. ఇది మాటల ప్రభుత్వమని గ్రామాల్లో చర్చ నడుస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని బీఆర్ఎస్‌కు అర్థమైందని.. కర్నాటక ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలను మిస్ గైడ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాలు చెప్పి బయటపడాలని కేసీఆర్ భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ అవారా పార్టీగా మారిందని ఎమ్మెల్యే తెలిపారు. 50 డ్యాములు కట్టిన కాంగ్రెస్ ఎక్కడ... ఒక్క డ్యామ్‌కే సినిమా చూపిస్తున్న బీఆర్ఎస్ ఎక్కడ అని అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చేముందు అన్ని వాగ్ధానాలు ఇచ్చారని.. ఒక్క జీవో కూడా బయటకి రాలేదని తెలిపారు. తెలంగాణ కోసం ఆత్మహత్య చేసుకున్న వాళ్ళ కుటుంబాల గూర్చి కేసీఆర్ ఆలోచించారా అని ప్రశ్నించారు. అమరుల కుటుంబాలను ప్రగతి భవన్ పిలిచి ఒక్క పూటైనా అన్నం పెట్టిండా అని నిలదీశారు. అమరుల కుటుంబాలను ఎందుకు పట్టించుకోలేదని అడిగారు. కొందరు అమాయకులను చంపి వాళ్ళ చేతిలో చిట్టిలు పెట్టిన వాళ్ళు ఎమ్మెల్యేలు, ఎంపీలు అయ్యారన్నారు. బీఆర్ఎస్ నాయకులు యూనివర్సిటీలకు ఎందుకు వెళ్ళలేక పోతున్నారని అన్నారు. ఎంఐఎం సినిమా హైదరాబాద్‌లోనే నడుస్తదని.. ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ రావద్దని మోదీ, కేసీఆర్ వ్యూహం రచిస్తున్నారన్నారు. కవిత జైలుకి వెళ్తదని బండి సంజయ్ రోజూ ఉపన్యాసాలు ఇచ్చారని.. కవిత అరెస్ట్ డ్రాప్ కాగానే బీజేపీ పని ఖతం అయిందన్నారు. నోరు విప్పినందుకే బండి సంజయ్ అవుట్ అయ్యారన్నారు. బీజేపీలో ఎవరైనా మాట్లాడితే బొంద పెడుతారని... కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. "కాంగ్రెస్ దగ్గర పైసలు లేవని.. అందరి దగ్గర బొక్కలు తెలినాయ్. నా దగ్గరికి ఐటీ వాళ్ళు వస్తే నా అప్పుల లిస్ట్ ఇచ్చేస్తా. ఐటీ వాళ్లే నాకు పైసలు ఇచ్చి వెళ్ళాలి. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కాంగ్రెస్‌ను ఒంటరి చేస్తున్నాయి. ముస్లింలకు ఓవైసీ బ్రదర్స్ ఏం చేశారు. సీఎం ఎవరుంటే వాళ్ళని గొప్ప ముఖ్యమంత్రి అనడం తప్పా ఓవైసీలకు ఏం రాదు. ముస్లింల కోసం ఓవైసీ ఏం చేయట్లేదని... అల్లా ఇదే చెప్పాడా?.. సచ్చిపోయాకా ఏం తీసుకెళ్లగలం? ఏడుగురు మజ్లిస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టండి. మజ్లిస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టి మాకు అధికారం ఇస్తే మీ జీవితాలను మార్చుతాం. దారుస్సలం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ" అంటూ వ్యాఖ్యలు చేశారు. మంత్రి హరీష్ రావుపై జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. "నేను ఎవరి గురించి నెగెటివ్ మాట్లడను. మేం ఏం చేస్తామో అది చెప్తాం. ఎప్పుడు కొట్టాలో అప్పుడు కొడతా. ఆయన వంద పంచులు కొడితే నాకు ఒక్క పంచ్ చాలు. హరీష్ రావుకి సమయం వచ్చినప్పుడు సమాధానం చెప్తా. హరీష్ రావుకి నిద్ర కరువైంది. హరీష్ రావుకి నిద్ర పట్టక పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడు" అంటూ మండిపడ్డారు. "నా బిడ్డనే నా అపోజిషన్. ప్రభుత్వం వస్తే చెప్పినవన్నీ చేయాలని నా బిడ్డ చెప్పింది. నేను పని చేయకపోతే నా బిడ్డనే అడ్డం పడుతది. రేవంత్ మా పీసీసీ చీఫ్. నేను రేవంత్ అన్నదమ్ములం. ఉప్పు కారం తింటున్నాం కాబట్టి అప్పుడప్పుడు కోపాలు వస్తాయి. అన్నదమ్ములం పంచాయితీ పెట్టుకుంటాం. అవుతల వాడు వచ్చి మా మధ్యలోకి వస్తే ఎటాక్ చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. సైలెంట్ ఓటింగ్ కాంగ్రెస్‌కు పడుతుంది. రాష్ట్రంలో నిషబ్ద విప్లవం వస్తుంది. 70 సీట్లలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. మా పాలసీలు కాపీ కొట్టి కేసీఆర్ మేనిఫెస్టో రిలీజ్ చేశారు" అంటూ జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# మహమ్మద్ అజారుద్దీన్‌పై నాలుగు కేసులు

(మొదటి పేజీ తరువాయి) అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉప్పల్ స్టేడియంలో వివిధ సామగ్రి కొనుగోళ్లలో కోట్ల రూపాయల గోల్ మాల్ జరిగిందని అజారుద్దీన్‌పై ఆరోపణలు వచ్చాయి. హెచ్‌సీఏలో కోట్ల రూపాయల నిధులు గోల్‌మాల్ చేశారని.. టెండర్ల పేరుతో థర్డ్ పార్టీకి నిధులు కట్టబెట్టారని అజారుద్దీన్‌పై కేసు నమోదు అయింది. అగ్నిమాపక పరికరాలు, క్రికెట్ బంతులు, బకెట్ కుర్చీలు, జిమ్ సామాగ్రితో సహా అనేక పరికరాల కొనుగోలు వ్యవహారంలో అవకతవకలు జరిగినట్లు తేలడంతో రాచకొండ పోలీసులు ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మరోవైపు నవంబర్ 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి అజారుద్దీన్ సిద్ధమైన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఆయన పోటీ చేయాలని భావిస్తున్నారు.

# డబ్బువైపు ఉంటారా ధర్మంవైపు ఉంటారా

**బంపర్ మెజారిటీతో బండి సంజయ్ ను గెలిపించండి.**

**కరీంనగర్ ప్రజలకు రాజాసింగ్ పిలుపు**



**కరీంనగర్, నవంబర్ 6 (సమ సమాజం):** ధర్మం కోసం, ప్రజల పక్షాన ఉంటూ నిరంతరం పోరాటం చేస్తున్న బండి సంజయ్ పక్షాన ఉంటారా? అవినీతి, అక్రమాలతో వేల కోట్లు సంపాదించి ఓటుకు రూ.20 వేలు పంచేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ అభ్యర్థి పక్షాన ఉంటారా? తేల్చుకోవాలని గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు. బండి సంజయ్ వ్యక్తి కాదని, ఓ శక్తి అని అభివర్ణించారు. బండి సంజయ్ నామినేషన్ సందర్భంగా సోమవారం ఎన్టీఆర్ చౌరస్తా నుండి వేలాది మంది యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సందర్భంగా రాజాసింగ్ ప్రసంగించారు. కరీంనగర్ లో పెద్దన్న బండి సంజయ్ నామినేషన్ కార్యక్రమానికి రావడం ఆనందంగా ఉందని. మీరు ఇక్కడి నుండే సంజయన్నను ఎంపీ చేసి పార్లమెంట్ కు పంపారు. ఇప్పుడు అసెంబ్లీకి పంపుతారని భావిస్తున్న. సీఎం కేసీఆర్ ను గద్దె దించేందుకు బండి సంజయ్ కంకణం కట్టుకుని 15 వందల కిలోమీటర్లు పాదయాత్ర చేసిండని కరీంనగర్ ఓటర్లకు దండం పెట్టి కోరుతున్నా... మీకు డబ్బు ముఖ్యమా? ధర్మం ముఖ్యమా? ఆలోచించండి. ధర్మంవైపు నిలబడ్డ బండి సంజయన్నను గెలిపించండి డబ్బుతో 5 ఏళ్లు బతకగలరా ఆలోచించండి అన్నారు.తెలంగాణ అసెంబ్లీకి బండి సంజయన్నను తీసుకుపోయి వచ్చేందుకు నేను సిద్ధంగా ఉన్నా..ఒవైసీ కరీంనగర్ లో ఎంఐఎం అభ్యర్ధిని పోటీ చేయించగలవా అని అన్నారు. మైనారిటిలకు ట్రిపుల్ తలాఖ్ తెచ్చి ముస్లిం మహిళల గర్వపడేలా చేసింది బీజేపీ.ప్రతి ఒక్క కార్యకర్త బండి సంజయన్న కోసం పనిచేసి బంపర్ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# తెలంగాణ జనసేనలోకి చేరికలు




**అమరావతి, నవంబర్6 (సమ సమాజం):** ఎన్నికల వేళ తెలంగాణలో జనసే పార్టీలోకి చేరికలు ఊపందుకున్నాయి. ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో సినీ నటుడు సాగర్, హైదరాబాద్ కి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, వెస్ట్ జోన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెనికి చెందిన వ్యాపారవేత్త లక్కినేని సురేందర్ రావు తదితరులు అమరావతిలో జనసేనలో చేరారు. కూకట్ పల్లి నుంచి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ని ప్రకటిస్తున్నట్లు పవన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రేమ్ ధన్యవాదాలు తెలిపారు.

# మిజోరం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో నేడు ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి) డిసెంబర్ 17న ముగుస్తుండగా.. ఛత్తీస్‌గఢ్ శాసనసభ గడువు జనవరి 3, 2024తో ముగియనుంది. ఆలోపే ఈ రెండు రాష్ట్రాలతోపాటు తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఎన్నికలు పూర్తవనున్నాయి. డిసెంబర్ 3న ఐదు రాష్ట్రాల ఎన్నికల లెక్కింపు ఉంటుంది. ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. తొలివిడతలో నవంబర్ 7న 20 స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మిగతా 70 స్థానాలకు నవంబర్ 17న మరోవిడతలో నిర్వహించ నున్నారు. ప్రస్తుతం జరుగుతోన్న 20 స్థానాల్లో ఎక్కువగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోనే ఉన్నాయి. దీంతో ఇక్కడ కేంద్ర ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసింది. తొలివిడత ఎన్నికలకు కొన్ని గంటల ముందే కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. రైతులు, మహిళా సంఘాలకు రుణమాఫీతో పాటు రాయితీపై వంటగ్యాస్, భూమిలేని పేదలకు ఆర్థిక సాయం వంటి హామీలను గుప్పిం చింది. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ అగ్రనాయకులు జోరుగా ప్రచారం చేశారు. ప్రధాని మోదీ ఛత్తీస్‌గఢ్‌లోని డోంగార్‌గఢ్‌లో ఉన్న బమ్లేశ్వరీ అమ్మవారి దేవాలయంతోపాటు చంద్రగిరిలో జైన్ మందిర్‌ను దర్శించుకు న్నారు. అక్కడ ఆచార్య శ్రీ 108 విద్యాసాగర్ జీ మహరాజ్ ఆశీస్సులు తీసుకున్నట్లు ప్రధాని మోదీ సోషల్ మీడియాలో చెప్పారు. మిజోరంలో 40 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 8.57లక్షల మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం 174 మంది ఎన్నిక బరిలో నిలిచారు. అధికార మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్), జోరం పీపుల్స్ మూమెంట్, కాంగ్రెస్ పూర్తిస్థాయిలో అభ్యర్థులను రంగంలో దించాయి. బీజేపీ మాత్రం 23 మందిని, ఆమ్ ఆద్మీ పార్టీ నలుగురిని పోటీలో నిలిపాయి. మరో 27 మంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉన్నారు. ఐదేళ్ల క్రితం చేజారిన అధికారాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. రాహుల్ గాంధీ వంటి అగ్రనేతలు మిజోరంలో ప్రచారం చేశారు. అక్టోబర్ 30న మిజోరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించాల్సి ఉన్నప్పటికీ ఆకస్మికంగా అది రద్దయ్యింది. మిజోరంలో పోలింగ్ విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారులకు పోస్టల్ బ్యాలెట్‌తోపాటు వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇంటినుంచే ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఇలా 2 వేల 59 మంది వృద్ధులు, దివ్యాంగులు, 8 వేల 526 మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 10 వేల 585 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేశారు.

# కామారెడ్డి నుంచి వెళ్లినా మీ గుండెల్లోనే ఉంటా : షబ్బీర్

(మొదటి పేజీ తరువాయి) గుండెల్లోనే ఉంటా" అని మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు.



సోమవారం కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో షబ్బీర్ మాట్లాడుతూ కామారెడ్డి నుంచి సీఎం అభ్యర్థి అయిన రేవంత్ రెడ్డి బరిలో ఉంటారని తనకోసం కష్టపడే దాంట్లో రెట్టింపు స్థాయిలో కష్టపడి రేవంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈనెల 10వ తేదీన రేవంత్ రెడ్డి కామారెడ్డిలో నామినేషన్ వేయనున్నారని నామినేషన్ అనంతరం రేవంత్ రెడ్డితో పాటు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కామారెడ్డి భారీ బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. రేవంత్ రెడ్డిని కామారెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించి సీఎం కేసీఆర్‌ను ఇక్కడి నుంచి తరిమి కొట్టాలన్నారు. కామారెడ్డిలో ఉన్న భూములను లాక్కునేందుకే కేసీఆర్ ఇక్కడికి వస్తున్నారని విరుచుకుపడ్డారు. కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని షబ్బీర్ అలీ కోరారు.



# బిసి అధ్యక్షుడిని తొలగించి.. బిసి సిఎం నినాదమా

(మొదటి పేజీ తరువాయి) అధికారంలోకి వచ్చేది లేదని తెలిసి బీసీకి సీఎం పదవి అని చెప్పడమంటే బీసీలను రాజకీయంగా మభ్యపెట్టడమే అన్నారు. నిజామాబాద్ పార్టీ ఆఫీసులో కవిత సోమవారం మీడియాతో మాట్లాడారు. నిజామాబాద్ అర్బన్ లో మరొకసారి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గణెశిష్ గుప్త భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు గణెశిష్ గుప్తా, ఏ జీవన్ రెడ్డిలతో కలిసి కవిత మీడియాతో మాట్లాడారు.గత ఎన్నికల్లో బీజేపీ 105 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోగా, ఈసారి అన్నిచోట్ల డిపాజిట్లు కోల్పోతుందన్నారు. బీసీ సీఎం నినాదం కేవలం ఒక రాజకీయ నినాదం, శుష్క నినాదం, శూన్య నినాదం. అది పనికొచ్చే నినాదం కాదన్నారు. ఇకపోతే బీసీ కులగణన ఎందుకు చేపట్టడంలేదో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. కుల వృత్తులకు చేయూతనివ్వకుండా కేంద్ర ప్రభుత్వం బీసీల జీవితాలతో ఆడుకుంటుందనిమీడియా సమావేశంలో ధ్వజమెత్తారు. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ ఎందుకు చేయడం లేదని, ఓబీసీ రిజర్వేషన్లను ఎందుకు సక్రమంగా అమలు చేయడం లేదని కేంద్రాన్ని ఆమె నిలదీశారు. బీసీ కులగణనపై ఇదివరకే సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ కేంద్రాన్ని ప్రశ్నించారు. తాజాగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రంగంలోకి దిగారు. దేశంలో బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న కూడా ప్రశ్నించకుండా కాంగ్రెస్ పార్టీ పనికిరాని ప్రతిపక్ష పార్టీగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేవలం ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్, బీజేపీలకు బీసీలపై ప్రేమ వచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, సీఎం కేసీఆర్ కి ఎన్నికలు ముఖ్యం కాదని, బీఆర్ఎస్ పార్టీ బీసీలకు చేసినంత మంచి పనులు ఏ పార్టీ చేయలేదన్నారు. జనగణన చేయకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ చేస్తే కాంగ్రెస్ చేసిన పాపాలు తొలగిపోవని తేల్చి చెప్పారు. 2010కి ముందు దాదాపు రూ. 4 వేల కోట్లు ఖర్చు చేసి బీసీ కులగణన చేపట్టారని, కానీ ఇప్పటి వరకు నివేదికను బహిర్గతం చేసే దమ్మూ ధైర్యం లేని పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. రాజ్యసభలో 2010లో మహిళా బిల్లును ఆమోదించినప్పుడు ఓబీసీ మహిళలకు కోటా కల్పించలేమని కూడా కాంగ్రెస్ స్పష్టం చేసిందని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి అన్ని వర్గాలకు అవసరమైన పనులను చేస్తున్నారని చెప్పారు. బీసీ కులగణన ఎందుకు చేపట్టలేదో, ఓబీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఎందుకు ప్రవేశపెట్టలేదో చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని కవిత ప్రశ్నించారు. 2004లోనే ఆర్ కృష్ణయ్యను తీసుకొని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను కలిసి ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ వినతి పత్రం అందించారు. ఏళ్లు గడిచినా కూడా కాంగ్రెస్, బీజేపీలు అంశంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, విశ్వవిద్యాలయాల్లో ఓబీసీ రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. కులవృత్తుల కోసం తెలంగాణ సర్కార్ ఎన్నో పథకాలు, కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తమది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని, బీసీల ప్రభుత్వమన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల పోస్టుల్లో ఎంత మంది బీసీలు ఉన్నారని రాహుల్ గాంధీ చాలా అమాయకంగా మాట్లాడుతున్నారు. యూపీఏ హయాంలో బీసీ, ఎస్సీ న్యాయమూర్తులు ప్రాతినిధ్యం పెంచడానికి ఎందుకు చర్యలు చేపట్టలేదని నిలదీశారు. కామారెడ్డిలో చెల్లని రూపాయి నిజామాబాద్ లో ఎలా చెల్లుతుందని షబ్బీర్ అలీపై సెటైర్లు చేశారు. నిజామాబాద్ అర్బన్ నుంచి షబ్బీర్ అలీ చేస్తున్నారని తెలిసిందే. షబ్బీర్ అలీ గతంలో గంప గోవర్ధన్ చేతిలో నాలుగు సార్లు ఓడిపోయారని, ఇప్పుడు గణెశిష్ గుప్త చేతిలో మరోసారి ఓడిపోతారని కవిత అన్నారు.

Edited, Printed, Published & owned by *GOSUKONDA PRUDHVIRAJU*, Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA,
Printed at *Panidhar PUBLICATIONS.* Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, *Editor: GOSUKONDA PRUDHVIRAJU*,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in